నేటి దినపత్రిక
# సూర్య
## తూర్పు గోదావరి
శనివారం,5 మే 2018 8పేజీలు

# నూరుశాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందేందుకు కృషి




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నూరుశాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా వారి నైపుణ్యాలను అభివృద్ధిపరిచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో ఏపిఎస్ఎస్‌డిసిను నెలకొల్పి విద్యార్థులకు ప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కొనేలా శిక్షణనిచ్చేందుకు 40 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను నెలకొల్పి వాటిలో 34 టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌గాను, ఆరు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గాను తీర్చిదిద్ది మెకానికల్, ఈసిఈ, ఈఈఈ విభాగాలలో ప్రయోగశాలలను నెలకొల్పారు. జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 11గంటలకు సెనేట్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ & ఇన్నోవేషన్ విభాగం వారు "సెన్సిటైజేషన్ ప్రోగ్రాం టు ఆపరేషనలైజ్ సీమెన్స్ సెంటర్స్ ఇన్ ఈస్ట్‌గోదావరి క్లస్టర్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు హాజరు కాగా ప్రత్యేక అతిథిగా ఏపిఎస్ఎస్‌డిసి స్పెషల్ సెక్రటరీ ప్రొ.ఘంటా సుబ్బారావు విచ్చేయగా డిజైన్ టెక్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ హరిప్రసాద్, ఏపిఎస్ఎస్‌డిసి ప్రాజెక్ట్ మేనేజర్ డా.బి.నాగేశ్వరరావు, ఏపిఎస్ఎస్‌డిసి కన్సల్టెంట్ డా.ఎన్.శైలజ, రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, ఓఎస్‌డి ప్రొ.కెవి.రమణ, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.ఎం.ప్రసాద్ వేదికనలంకరించారు. ఏపిఎస్ఎస్‌డిసి యూనివర్శిటీ కో-ఆర్డినేటర్ ప్రొ.ఎల్.సుమలత సభకు స్వాగతం పలికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూరుశాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా వారి నైపుణ్యాలను అభివృద్ధిపరిచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశానిర్దేశంతో ఏపిఎస్ఎస్‌డిసిను నెలకొల్పి విద్యార్థులకు ప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కొనేలా శిక్షణనిచ్చేందుకు 40 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను నెలకొల్పి వాటిలో 34 టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌గాను, ఆరు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గాను తీర్చిదిద్ది మెకానికల్, ఈసిఈ, ఈఈఈ విభాగాలలో ప్రయోగశాలలను నెలకొల్పారు. సాంకేతిక విద్యాసంస్థలకు, పరిశ్రమలకు మధ్యనున్న అంతర్యాన్ని చెరిపివేసి విద్యార్థులకు స్కిల్ సెట్‌ను అభివృద్ధిపరిచేలా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు వ్యవహరిస్తాయి. విద్యార్థులకు వివిధ ప్రాజెక్ట్‌లను రూపొందించి సంఘంలో నెలకొన్న సమస్యలకు సృజనాత్మకతతో కూడిన పరిష్కారాలను అందించేలా శిక్షణను ఇస్తారు. ఈ నేపథ్యంలో ప్రొ.ఘంటా సుబ్బారావు మాట్లాడుతూ ఐఐటిలలో కూడా లేనటువంటి ఆధునిక ల్యాబ్ సౌకర్యాలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో నెలకొల్పి స్కిల్ సెట్‌ను అభివృద్ధిపరుస్తున్నామన్నారు. నూతన పోకడలతో నెలకొన్న సాంకేతిక నైపుణ్యాలను వివిధ పరికరాల ద్వారా విద్యార్థులకు నేర్పించి విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ, ఐటిఐలలోని విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తున్నామని తెలిపారు. ఇటీవల కియా మోటర్స్ వారు అనంతపురం జెఎన్‌టియులో 4వేల మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిని జార్జియా, అట్లాంటాలోని పరిశ్రమలను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించిందని, ఇంకా 1500మంది నిరుద్యోగులకు అవకాశం కల్పించనుందన్నారు. విశ్వవిద్యాలయాలు సొంతంగా నెలకొల్పలేని కొన్ని ఖరీదైన పరికరాలను జర్మనీ బేస్డ్ సీమెన్స్ సెంటర్‌లు నెలకొల్పి విద్యార్థులకు పరిశోధనలపై అవగాహన కల్పించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి ద్వారా 3లక్షల మందికి శిక్షణను ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రానున్న రోజులలో పాఠ్య ప్రణాళికను ప్రాక్టికల్ ఓరియంటేడెడ్‌గా రూపకల్పన చేసి వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు చేస్తున్నామని, దీనికి ప్రసిద్ధ కంపెనీలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రఖ్యాత సంస్థలతో అనుసంధానమై నిరుద్యోగ నిర్మూలన చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. డిగ్రీ కళాశాలల్లో 10 ఫౌండేషన్ కోర్సులను ప్రారంభించి వాటిలో విషయ పరిజ్ఞానం కన్నా నైపుణ్యాభివృద్ధి పొందేలా పాఠ్య ప్రణాళికలను మార్చనున్నామన్నారు. ఇంకను ఏరోస్పేస్, షిప్ బిల్డింగ్, ఎనర్జీ మొదలగు విభాగాలలో 200 ల్యాబ్‌లను ప్రారంభించి 272 మంది శిక్షకులను నియమించి త్రీడి కంటెంట్‌తో శిక్షణనిచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి దీని ద్వారా లబ్ధి పొందేలా కృషి చేయాలన్నారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణావకాశాన్ని విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలలు, అధ్యాపకులు, విద్యార్థులు వినియోగించుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు ఒక పరికరం ఎలా పనిచేస్తున్నది, దాని పనితీరుపై అవగాహన పెంచుకుని ప్రయోగ పద్ధతిలో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. జెఎన్‌టియుకెలో త్వరలో టెక్నికల్ ఎగ్జిబిషన్‌లను నిర్వహించి నూతన పరికరాలపై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు సూర్యునిలా వెలుగొందాలంటే నైపుణ్యవంతులుగా తమను తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు అతిథులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.